క్లుప్తంగా

ప్రారంభమైన ధనుర్మాస పూజలు



బిక్కవోలులో లక్ష్మీ నారాయణస్వామి

బిక్కవోలు: బిక్కవోలు గ్రామంలో కొలువైన లక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ప్రారంభమయ్యాయి. పందలపాక గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత కేశవస్వామి ఆలయం వద్ద అభిషేకాలు, పూజలు చేపట్టారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు.

సదస్సులతో సమస్యలకు స్వస్తి



దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ కృష్ణ

బిక్కవోలు: రెవెన్యూ రికార్డుల్లో సాంకేతిక సమస్యలకు స్వస్తి పలికేందుకే సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కృష్ణ తెలిపారు.సోమవారం రంగాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో తలెత్తిన భూ హెచ్చు తగ్గులను సరిచేసుకునేందుకు ప్రభుత్వం ఈ సదస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీఆర్వో కొడి సుబ్బారావు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌కు మూడు వినతులు

రంగంపేట: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి మూడు వినతులు అందినట్లు తహసీల్దార్ కోసు అనసూయ తెలిపారు. ఫిర్యాదులను సంబంధిత శాఖాధికారులకు అందిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

18న కనకదుర్గమ్మ జాతర

మధురపూడి: కోరుకొండ మండలం గాదరాడ దుర్గానగర్‌లోని కనకదుర్గమ్మ జాతరను ఈ నెల 18న నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఏటా మాదిరిగానే ఆ రోజు ఉదయం 6 నుంచి రాత్రి 12 గంటల వరకూ జాతర ఘనంగా నిర్వహించనున్నారు.

23న షాపుల అద్దె వేలం

మధురపూడి: కోరుకొండలోని విరియాల వెంకటరెడ్డి పంతులు సత్రానికి చెందిన షాపుల అద్దె హక్కు నిమిత్తం ఈ నెల 23న బహిరంగ వేలం నిర్వహించనున్నారు. సత్రం కార్యనిర్వాహణాధికారి జీవీ లక్ష్మీకుమార్ సోమవారం ఈ విషయాన్ని ప్రకటనలో తెలిపారు. 1-1-25 నుంచి 31-12-2028 వరకూ మూడేళ్ల కాలపరిమితికి వేలం జరుగుతుందన్నారు. లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం రోడ్డులోని 142 చదరపు అడుగుల షాపునకు ధరావత్తుగా రూ.5 వేలు, 162 చదరపు అడుగుల షాపునకు ధరావత్తుగా రూ.4 వేలు చెల్లించాలన్నారు. అలాగే లక్ష రూపాయల సాల్వెన్సీ కట్టాల్సి ఉంటుందన్నారు. వేలంలో పాల్గొనేవారు ముందుగానే ఆధార్ కార్డు నకలును అందజేసి, ధరావత్తు చెల్లించాలని తెలిపారు.

19న అనపర్తిలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

పెదపూడి: అనపర్తిలో ఈ నెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నామని ఎంపీడీఓ రామకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2023 ఏప్రిల్1వ తేదీ నుంచి 2024 మార్చి31వ తేదీ వరకు చేపట్టిన పనులకు గాను 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నారన్నారు. సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో మంత్రి సుభాష్ పూజలు

పెదపూడి: మండలంలోని పుట్టకొండ గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామిని రాష్ట్ర మంత్రి సుభాష్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి కొంత సేపు ప్రత్యేక పూజల్లో కూర్చున్నారు. ఆలయ అర్చకులు మంత్రికి ఆశీర్వచనాలు అందించారు. ఈఓ వడ్డాది సత్యనారాయణ ఆధ్వర్యంలో మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

నేడు అనపర్తిలో పెన్షనర్స్ డే

పెదపూడి: స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అనపర్తి యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్స్ డే నిర్వహించనున్నామని అసోసియేషన్ అనపర్తి యూనిట్ కార్యదర్శి గొలుగూరి రామారెడ్డి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు.స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో మధ్యాహ్నం 2 గంటలకు కార్యక్రమం జరుగుతుందన్నారు. 75 సంవత్సరాలు వయస్సు నిండిన పెన్షనర్లకు సన్మానాలు నిర్వహిస్తారన్నారు. పెన్షనర్స్ అంతా హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఆరోగ్య నియమాలే రక్ష

- శీతాకాలంలో విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు
- ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసమే కారణం
- గుండె, ఆస్తమా, మధుమేహం పట్ల జాగ్రత్తలు అవసరం
- పెంపుడు జంతువులకు దూరంగా ఉండడం మేలు
- పిల్లలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం



రంగంపేట పీహెచ్‌సీలో రోగులకు ఆరోగ్య సూచనలు చేస్తున్న వైద్యురాలు వేణు శ్రీలక్ష్మి(ఫైల్)

రంగంపేట: శీతాకాలంలో చలి పులి పంజా విసురుతోంది. వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. వృద్ధులు, చిన్నారులలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటంతో తేలికగా సీజనల్ వ్యాధులు చుట్టుముడుతున్నాయి. దీంతో ఆస్పత్రులకు వ్యాధి పీడితుల సంఖ్య పెరుగుతోంది. రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం మేలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. చల్లటి వాతావరణంలో ఎక్కువ సమయం గడపకుండా అప్రమత్తంగా ఉండాలి. సాధ్యమైనంత వరకు వేకువ జామున, రాత్రి వేళల్లో బయట సంచరించకుండా ఉంటే ఉత్తమం. ప్రధానంగా పిల్లలు, వృద్ధుల ఆరోగ్య పరిరక్షణలో తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఏమాత్రం అనారోగ్యం తలెత్తినా వెంటనే వైద్యులను సంప్రదించాలి. సకాలంలో చికిత్స అందించాలి. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు సైతం మరింత జాగ్రత్తగా ఉండడం మంచిది. శీతాకాలంలో తీసుకోవలసిన చర్యలపై వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు.

వ్యాయామం తగ్గించాల్సిందే

ఉదయం పొగ మంచు, ఈదురు గాలులు విజృంభిస్తుంటాయి. దీంతో శ్వాసకోస వ్యాధిగ్రస్తులు ఉక్కిరి బిక్కిరి అవుతుంటారు. వ్యాయామం చేసే విషయంలో వీరు తగిన జాగ్రత్తలు పాటించాలి. వ్యాయామం పేరుతో గంటల కొద్దీ ఓపెన్ ఎయిర్ గ్రౌండ్స్, పార్కులలో తిరగడం తగ్గించాలి. ఇంట్లో, ఇండోర్ స్టేడియంలో మాత్రమే వ్యాయామం చేయడం మంచిది. అరగంట పాటు సురక్షిత ప్రాంతంలో నడక, ఆటలు కొనసాగించాలి.

తస్మాత్ జాగ్రత్త

ప్రస్తుతం ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. చలి తీవ్రత పెరిగే కొద్దీ రక్తనాళాలు సంకోచిస్తాయి. దీంతో అవయవాలకు రక్త ప్రసరణ చేసే గుండె మరింత వేగంగా పని చేయాల్సి ఉంటుంది. ఆక్సిజన్‌తో కూడిన రక్త సరఫరా తగ్గడంతో గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువ. గుండె జబ్బులు, మధుమేహం, ఆస్తమా వ్యాధిగ్రస్తులకు ఒక విధంగా శీతాకాలం శత్రువే. శరీరం వ్యాధుల బారిన పడేది ఈ సీజన్‌లోనే. ఎప్పుడైనా గుండెలో చిన్న నొప్పిగా అనిపిస్తే వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లి డాక్టర్‌ను సంప్రదించాలి. రోగ నిరోధక శక్తి తక్కుగా ఉన్న చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలి. ఉదయం, రాత్రి వేళల్లో పిల్లలను బయటకు రానివ్వకుండా చూసుకోవాలి. వయోవృద్ధులు సైతం జాగ్రత్తలు పాటించకుంటే వైరస్ దాడిచేసే ప్రమాదం ఉంది. శీతాకాలంలో పెంపుడు జంతువులకు దూరంగా ఉండడం ఉత్తమం. వైరస్‌ల వ్యాప్తికి పెంపుడు జంతువులు ప్రధాన కారణమని వైరాలజీ నిపుణులు చెబుతున్నారు. ఈ కాలంలో వాటిని నిద్రగది, వంట గదిలోనికి రానివ్వకుండా అదుపు చేయడం మంచిది. పిల్లలు, వయో వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు పెంపుడు జంతువుల దరిదాపుల్లోకి కూడా వెళ్లకూడదని వైద్యులు సూచిస్తున్నారు.

బయటి ఆహారం వద్దు

వాతావరణం చల్లగా ఉంటే చాలు వేడి వేడి పకోడీలు, బజ్జీలు, బోండాలను విపరీతంగా లాగించేస్తుంటాం. శీతాకాలంలో అలాంటి ఆహార పదార్థాలకు కొన్ని రోజుల పాటు విరామం ఇవ్వాలి. లేదంటే ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలు, ఆకు కూరలు, ఏ, సీ, కే, విటమిన్లు పుష్కలంగా లభించే పదార్థాలను తీసుకోవాలి. పోషక విలువలు సమృద్ధిగా ఉండే బీట్‌రూట్, క్యారెట్, ఆకు కూరలను తీసుకోవడం మంచిది. మసాలాతో కూడుకున్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం మేలు.

గోరు వెచ్చని నీటితో ఉపశమనం

చల్లదనంతో ఊపిరితిత్తులలోని పొరలు అతిగా స్పందిస్తాయి. కూల్ డ్రింక్‌లు, ఫ్రిజ్‌లో పెట్టిన వాటిని సేవించడం ప్రమాదకరం. జలుబు, దగ్గు, జ్వరం బారిన పడిన వారు గోరు వెచ్చని నీటిని తాగితే కాస్త ఉపసమనంగా ఉంటుంది. ధూమపానానికి దూరంగా ఉండడం శ్రేయస్కరం.

జాగ్రత్తలు తప్పనిసరి



చలికాలంలో ఆరోగ్యవంతులు సైతం వ్యాధుల బారిన పడే అవకాశం ఎక్కువ. గుండె జబ్బులు ఉన్న వారు అప్రమత్తంగా ఉండాలి. చిన్న తేడా కనిపించినా వైద్యులను సంప్రదించాలి. శీతల పానీయాలు, పదార్థాల జోలికి వెళ్లకూడదు. వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఆహారం తీసుకోవాలి. వృద్ధులు, చిన్న పిల్లలు మంచులో తిరగకుండా ఉంటే మంచిది. గోరు వెచ్చని నీటినే తాగాలి. ఇంట్లో చేసిన ఆహార పదార్థాలను మాత్రమే తినడం ఆరోగ్యకరం.

– బి. వేణు శ్రీలక్ష్మి, పీహెచ్‌సీ వైద్యాధికారి, రంగంపేట.

ప్రమాదకర వైరస్‌లతో ముప్పు



వాతావరణంలో ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పడిపోతున్నాయి. చలి తీవ్రత, పొగమంచు పెరిగిపోతున్నాయి. మారిన వాతావరణ పరిస్థితుల్లో ప్రమాదకర వైరస్‌లు పొంచి ఉన్నాయి. శ్వాసకోస వ్యాధులు, జ్వరాలు వచ్చే అవకాశం ఉంది. ఆరోగ్యవంతులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రోగాల బారిన పడాల్సిందే. ముఖ్యంగా ఆస్తమా, గుండె, మధుమేహం సమస్యలు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి.

– కె.చిన్నారావు, వైద్యాధికారి, పీహెచ్‌సీ, రంగంపేట.

గ్రామాభివృద్ధి కార్యాచరణపై నేటి నుంచి శిక్షణ

రంగంపేట: గ్రామాల్లో సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా రెండు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సాయిబాబు సోమవారం తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తప్పని సరిగా హాజరు కావాలన్నారు. ఎంపీడీఓ సాయిబాబు ఆధ్వర్యంలో రంగంపేట-1,2, వడిశలేరు-1,2, చంద్రేడు, కోటపాడు, దొడ్డిగుంట, మర్రిపూడి, వీరంపాలెం, పెదరాయవరం గ్రామాలకు సంబంధించి శిక్షణా కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయం లోను, ఈఓపీఆర్డీ వెంకటరత్నం ఆధ్వర్యంలో జి.దొంతమూరు-1,2, సుభద్రంపేట, ఎస్‌టి రాజాపురం, ఈలకొలను, సింగంపల్లి, వెంకటాపురం, ముకుందవరం, నల్లమిల్లి గ్రామాలకు శిక్షణా కార్యక్రమం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

చిత్రలేఖనం పోటీలు



చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న విద్యార్థులు

రాజానగరం: స్థానికంగా ఉన్న ఒక ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ సుధాకర్ పర్యవేక్షణలో ఇంధన పొదుపుపై ఈ పోటీలు జరిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బలమైన పునాదితోనే అద్భుత ఫలితాలు



సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు

రాజానగరం: ప్రాథమిక పాఠశాల్లోనే విద్యార్థుల చదువుకు పునాది పడుతుందని, అది బలంగా ఉంటేనే వారు అద్భుత ఫలితాలను సాధించగలరని ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ సెంటర్ కో ఆర్డినేటర్, కోనసీమ జిల్లా సమగ్ర శిక్ష ఏఎంఓ పి.రాంబాబు అన్నారు. కొండగుంటూరులోని పాలిటెక్నిక్ కళాశాలలో ఎఫ్ఎల్ఎన్ 5వ బ్యాచ్ శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఆరు రోజుల పాటు ఈ శిక్షణ నిర్వహించనున్నారు. 2030 నాటికి సాధించాల్సిన సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్‌లో భాగంగా ప్రతి విద్యార్థికి నాణ్యమైన బోధన అందించాలని నూతన జాతీయ విద్యా విధానం స్పష్టం చేస్తుందన్నారు. ప్రథమ్ సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ జగదీష్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో మొదటి ఎనిమిదేళ్లు ఎంతో కీలకమన్నారు. ఆ దశలోనే మానసికాభివృద్ధి, అభ్యసన వేగంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో పరిశీలకులు సుజాతారత్నం, లెక్చరర్ గంగాధరరావు, ఎంఈఓలు కె.తిరుమలరావు, సీహెచ్ ఆంజనేయులు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 270 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలపై నాలుగు అర్జీలు

సీతానగరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు నాలుగు అర్జీలు వచ్చాయని ఎంపీడీవో ఎం.భారతి, తహసీల్దార్ ఎ.శ్రీనివాస్ సోమవారం తెలిపారు. కొత్త రేషన్ కార్డు కావాలని కోరుతూ చీపురుపల్లికి చెందిన జె స్రవంతి అర్జీ అందించారు. చినకొండేపూడికి చెందిన అడ్వకేట్ నకుల సురేష్ నల్గొండ కొండను అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారని, ఎస్టీటీలో కేసు వేయడం జరిగిందని, దానికి సంబంధించి సమాచారం అందించాలని దరఖాస్తు చేసుకున్నారు. తన పట్టా భూమికి దారి చూపాలని కోరుతూ చినకొండేపూడికి చెందిన సింహాద్రి శ్రీనివాస్ అర్జీ అందించారు. లంక భూమికి పట్టాలు ఇవ్వాలని సింగవరానికి చెందిన ఎనిమిది మంది కోరారు.

నేడు కనకదుర్గమ్మ తీర్థం



సూర్యారావుపేటలోని కనకదుర్గమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ

రాజానగరం: జాతీయ రహదారిని ఆనుకుని సూర్యారావుపేట జంక్షన్‌లో ఉన్న కనకదుర్గమ్మ ఆలయం వద్ద మంగళవారం 44వ తీర్థమహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. ఈ నేపథ్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను భారీ ఎత్తున నిర్వహించనున్నారు. జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సూర్యారావుపేట, చక్రద్వారబంధం గ్రామాల ప్రజలు కలిసి తీర్థమహోత్సవం నిర్వహిస్తారు.

- పాతతుంగపాడులో కనకదుర్గమ్మ తీర్థమహోత్సవం మంగళవారం జరగనుంది. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.
- కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మురారిలోని కనకదుర్గమ్మ తీర్థమహోత్సవం కూడా మంగళవారం ఘనంగా జరగనుంది. అక్కడ ఉదయం నుంచి సాయంత్రం వరకూ కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం సూర్యారావుపేటలో రాత్రి నుంచి తెల్లవారుజాము వరకూ నిర్వహిస్తారు.

రెవెన్యూ సదస్సుకు తొమ్మిది అర్జీలు



రఘుదేవపురంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

సీతానగరం: రఘుదేవపురంలో తహసీల్దార్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు తొమ్మిది అర్జీలు వచ్చాయి. పట్టాదారు పాస్ పుస్తకాలు, వెబ్‌ల్యాండ్‌లో ఇంటి పేరు తప్పుగా నమోదైందని, ఎఫ్‌లైన్లో పంట భూమి తక్కువగా ఉందని, అగ్రికల్చర్ ఇన్‌కమ్ సర్టిఫికెట్లు తదితర వాటికోసం దరఖాస్తులు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మూర్తి, ఆర్ఐ నవీన్, వీఆర్వో అఖిల్, ఎండోమెంట్ ఈవో పాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాజెక్టుల పేరుతో రూ.57.75 లక్షలకు టోకరా

రాజమహేంద్రవరం రూరల్: ప్రభుత్వ ప్రాజెక్టులు ఇప్పిస్తానని చెప్పి రూ.57.75 లక్షలను దఫదఫాలుగా కాజేశారని బొమ్మూరులోని వెంకట గార్డెన్స్‌కు చెందిన చింతకాయల సోమేష్ బొమ్మూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే.. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కొత్తపట్నం గ్రామానికి చెందిన చింతకాయల సోమేష్ ఎల్అండ్‌టీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ప్రస్తుతం బొమ్మూరులో నివసిస్తున్నాడు. అతడికి పరిచయమైన ఆకుల సౌజన్య, ఆకుల శ్రీనివాస్, అజ్జరపు సునీల్ ప్రభుత్వ ప్రాజెక్టులు ఇప్పిస్తానని నమ్మబలికారు. దీంతో వారి బ్యాంకు ఖాతాలకు దఫదఫాలుగా రూ.57.75 లక్షలను సోమేష్ జమ చేశాడు. అనంతరం ప్రభుత్వ ప్రాజెక్టులు మంజూరయ్యాయంటూ వారు లెటర్లు కూడా ఇచ్చారు. అయితే అవి ఫేక్ అని తేలడంతో తన సొమ్మును తిరిగి ఇచ్చేయ్యాలని సోమేష్ అడిగాడు. దానికి వారు సమాధానం చెప్పకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై రమేష్ కేసు నమోదు చేశారు.

షెడ్యూల్ తెగల సమస్యలను పరిష్కరిస్తాం



వేమగిరిలో సమస్యలు తెలుసుకుంటున్న ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్ నాయక్

కడియం: రాష్ట్రంలో అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకూ 34 రకాల షెడ్యూల్ తెగల ప్రజలు ఉన్నారని, వారందరి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎస్టీ కమిషన్ సభ్యుడు వదిత్య శంకర్ నాయక్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం కడియం మండలం వేమగిరి పంచాయతీ కార్యాలయం వద్ద ఎస్టీ కుల పెద్దలతో సమావేశం నిర్వహించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కేఎస్ జ్యోతి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీల సమస్యలను శంకర్ నాయక్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, పిల్లల్ని బాగా చదివించాలని, చెడు అలవాట్లు, వ్యసనాల బారిన పడకుండా పర్యవేక్షణ చేయాలన్నారు.

సమస్యలపై పలు అర్జీలు

ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్ నాయక్‌కు స్థానికులు పలు అర్జీలు అందజేశారు. ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని, తమ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ మెరుగుపర్చాలని, కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టాలని కోరారు. తమ కులదైవమైన ఏకలవ్యుడు విగ్రహాన్ని వేమగిరి సెంటర్, కడియపులంకలో ఏర్పాటుకు సహకరించాలని, కడియపులంకలో నిర్మించిన కమ్యూనిటీ హాలుకు విద్యుత్ సౌకర్యం పునరుద్ధరించాలని కోరారు.

సౌత్‌జోన్ ఖోఖో పోటీలకు మహాలక్ష్మి

ప్రకాశం నగర్: కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బీకాం విద్యార్థిని మహాలక్ష్మి యూనివర్సిటీ ఆఫ్ కాలీకాట్‌లో జరిగే సౌత్‌జోన్ ఖోఖో పోటీలకు ఎంపికైంది. ఈ విషయాన్ని కళాశాల పీఈడీ సుధారాణి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో జరిగిన ఇంటర్ కాలేజీయేట్ కం యూనివర్సిటీ ట్రయిల్స్‌లో మహాలక్ష్మి ప్రతిభ చూపిందన్నారు.

రాజానగరం మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎంపీడీఓ	ఎస్‌జే ఝాన్సీ	96520 77166
తహసీల్దార్	ఎస్.లక్ష్మీలావణ్య	98499 03900
డిప్యూటీ తహసీల్దార్	ఎ.కుమారి	99491 00395
మండల సర్వేయర్	ఇ.అనిత	81794 14568
మండల సివిల్ సప్లయిస్ డీటీ	గొలుగూరి బాపిరాజు	91823 02929
మండల రీసర్వే డీటీ	బి.క్రాంతి	7382 286190
మండల వ్యవసాయాధికారి	ఎస్‌కే ఇమామి ఖాసిం	83310 56550
మండల ఇంజినీర్	సంపత్ కుమార్	98661 35609
విద్యుత్ శాఖ ఇంజినీర్, రాజానగరం	సుధాకర్	94408 12623
విద్యుత్ శాఖ ఇంజినీర్, సంపత్ నగరం	సత్యప్రసాద్	94408 12627
మండల విద్యాశాఖాధికారి- 1	రామన్నదొర	94409 13928
మండల విద్యాశాఖాధికారి- 2	జ్యోతిప్రసాద్	94401 71896
ఐసీడీఎస్ ప్రాజెక్టు, సీడీపీఓ	టి.నాగమణి	94408 14693
ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) ఏపీఎం	సునీత	79933 25065
గృహ నిర్మాణ శాఖ డీఈ	ఆర్‌పీ బాబు	70939 30566
గృహనిర్మాణ శాఖ ఏఈ	ఏవి రామారావు	70939 30478
సబ్ రిజిస్ట్రార్, రాజానగరం	వెంకటేశ్వరరావు	70939 21434
పోలీసు శాఖ		
రాజానగరం సీఐ	ఎస్‌పీ వీరయ్య గౌడ్	94407 96585
రాజానగరం ఎస్సై- 1	మనోహర్	94932 06031
ఎస్సై- 2	నాగేశ్వర్	94904 91132
బొమ్మూరు సీఐ	కాశీ విశ్వనాథ్	94407 96533

బిక్కవోలు మండలంలోని అధికారులు వివరాలు

పేరు	హోదా	ఫోన్ నంబర్
వి. శ్రీనువాస్	ఎంపీడీవో	9848496088
ఎన్.జాన్ మిల్టన్	పంచాయతీ విస్తరణాధికారి	9110394865
–	తహసీల్దార్	9849903913
బీబీఎస్‌వీవీ కృష్ణ	డిప్యూటీ తహసీల్దార్	9866484845
యువై రత్నం	అసిస్టెంట్ ఇంజినీర్, పంచాయతీరాజ్	7036977405
ఎన్ సామ్యూల్ జాన్	వ్యవసాయ శాఖ ఏవో	8331056572
సీహెచ్‌వీవీ సత్యనారాయణ	మండల విద్యాశాఖ-1	9394222224
కె.పూర్ణచంద్రరావు	మండల విద్యాశాఖ -2	7981174295
కె.సాయి కుమార్	ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్	9111199576
రాంబాబు	ఏఈ, రోడ్డు భవనాల శాఖ	6301327292
ఏ.సరోజ	ఏఈఈ, నీటి పారుదల శాఖ, బిక్కవోలు	9885133949
కె.బుజ్జిదొర	ఏఈ, విద్యుత్ శాఖ	9440812650
వి.వనమయ్య	ఏఈ, హౌసింగ్	7093930486
వి.రవిచంద్ర కుమార్	ఎస్సై	9440904851
డాక్టర్ ప్రణీత్	వెటర్నరీ వైద్యులు, బిక్కవోలు	9494240289
డాక్టర్ దుర్గాదేవి	పీహెచ్‌సీ వైద్యులు, బిక్కవోలు	8008540157
డాక్టర్ విజయలక్ష్మి	పీహెచ్‌సీ వైద్యులు, కొంకుదురు	6303221241
అగస్టీన్	ఏపీవో ఉపాధిహామీ	7093998252
టి.సుప్రియ	ఏపీఎం వెలుగు	7993325064
శాంతి	ఐసీడీఎస్ సూపర్‌వైజర్, బిక్కవోలు	9177060757
కృష్ణవేణి	ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఊలపల్లి సెక్టార్	6305213882
జెర్సీ ఫోరెన్స్	ఐసీడీఎస్ సీడీపీవో, రంగంపేట ప్రాజెక్టు	9491051561
ఎస్.ప్రభు కృష్ణ.	ఏఎస్ఓ	9493789131

లక్ష్యసాధనకు నిరంతర కృషి

- రుడా చైర్మన్ వెంకట రమణ చౌదరి
- ఘనంగా జోష్ 2024



జీఎస్ఎల్ అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావుకు జ్ఞాపిక అందజేస్తున్న స్కూలు యాజమాన్యం



ఆకట్టుకున్న శ్రీరామ పట్టాభిషేకం ప్రదర్శన

రాజానగరం: క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ, ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు విద్యార్థులు నిరంతర కృషి చేయాలని రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. దివాన్ చెరువులోని శ్రీప్రకాష్ విద్యానికేతన్ 12వ వార్షికోత్సవాన్ని జోష్ 2024 పేరిట సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుడా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, దేశం గర్వించే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మరో ముఖ్యఅతిథి, జీఎస్ఎల్ చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ ఎంతో ప్రధానమైనదన్నారు. ఆ దశలో నడవడిక, కార్యాచరణే భవితకు పునాదులవుతాయన్నారు. ఐఏఎస్ ట్రైనర్, రచయిత ఆకెళ్ల రాఘవేంద్ర మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ కష్టాలను తెలిసేలా పిల్లలను పెంచాలని, గారాబం చేస్తే వారి భవిష్యత్తుకు నష్టం చేసిన వారవుతారన్నారు. విద్యానికేతన్ కరస్పాండెంట్ సీహెచ్ విజయ ప్రకాష్ 12 ఏళ్ల ప్రయాణానికి సంబంధించిన నివేదికను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటలు, పాటలు, నృత్యాలతో అలరించారు. వారు ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.